వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 06 ఏప్రిల్ 2025

## అరటి రైతులను ఆదుకోండి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



అన్నమయ్య జిల్లాలో పలు మండలాల్లో రెండు రోజుల క్రితం వీచిన పెనుగాలులు, అకాల వర్షాలతో అరటి తోటలు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ని ఐదు మండలాల్లో, రాజంపేట నియోజకవర్గంలోని రెండు మండలాల్లో వందలాది ఎకరాల్లో అరటి తోటలకు భారీ నష్టం ఏర్పడినట్లు ప్రాథమిక సమాచారం. ఇప్పటికే ధ్వంసమైన అరటి తోటల రైతులకు ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అరటి తోటలకు జరిగిన నర్సంపేట నివేదికలు తెప్పించుకొని నష్టపరిహారం చెల్లించాలని బాధిత అరటి రైతులు కోరుతున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ధ్వంసమైన అరటి తోటలను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ సందర్శించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో జిల్లాలో పలు మండలాల్లో వేలాదిగా అరటి చెట్లు నేలమట్టమై. రైతులకు భారీగా పంట నష్టం జరిగిందని తెలుస్తుంది.

## అల్తాఫ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



సంవత్సరాల తరబడి మంచానికే పరిమితమైన అల్తాఫ్ కు పెన్షన్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్ పేర్కొన్నారు. శనివారం బిజెపి ఆధ్వర్యంలో అల్తాఫ్ అనే వ్యక్తికి బియ్యము, సరుకులు, కూరగాయలు అందజేశారు. అనంతరం వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ 2023 వ సంవత్సరం ప్రభుత్వం అతనికి సదరన్ సర్టిఫికెట్ జారీ చేసినా నేటికి పెన్షన్ రాలేదనీ ,కూటమి ప్రభుత్వంలో అల్తాఫ్ కు పెన్షన్ అందజేసినట్లయితే వారి కుటుంబం కాస్త ఆర్థికంగా నిలదొక్కుకుంటుందన్నారు. కావున ప్రభుత్వం అల్తాఫ్ కు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ఉపాధ్యక్షుడు ఎక్కలూరి వెంకటేశ్వర్లు, సముద్రాల విజయ్ కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీరామనవమి వేడుకలు..!

- అన్నమయ్య జిల్లా వ్యాపితంగా వాడవాడలో ఉత్సవాలకు ఏర్పాట్లు..!
- కొన్ని రామాలయాల్లో ఉగాది నుండే వసంత ఉత్సవాలు
- మొదటిరోజే అత్యధిక రామాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాలు





(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

తెలుగువారికి అత్యంత ప్రీతికరమైన పండుగగా చెప్పబడే శ్రీరామనవమి ఉత్సవ



పుట్టమన్ను సేకరిస్తున్న పురోహితులు

సంబరాలకు ఏర్పాట్లు గ్రామసీమల్లో మొదలయ్యాయి. హిందూ సమాజంలో ఏ దేవుడికి లేనన్ని ఆలయాలు ఒక శ్రీరామచంద్రునికే ఉన్నాయి. వాడవాడలో, పల్లెపల్లెలో రామాలయాలు మనకు దర్శనమిస్తాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించేందుకు రామాలయ కమిటీలు సిద్ధమయ్యాయి. రామాలయాలకు వారి ఆర్థిక స్థితిగతిని బట్టి ఆయా ఆలయ కమిటీలు సున్నాలు, రంగులు వేయడం ఇప్పటికే పూర్తి చేశారు. ఉత్సవమూర్తులను ఉత్సవాలకు ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాలు కూడా పూర్తిచేశారు. రామాలయాలకు వారి ఆర్థిక స్థితిగతిని బట్టి ఆయా ఆలయ కమిటీలు సున్నాలు, రంగులు వేయడం ఇప్పటికే పూర్తి చేశారు. ఉత్సవమూర్తులను ఉత్సవాలకు ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాలు కూడా పూర్తిచేశారు. శ్రీరామనవమి వేడుకలతో శ్రీరామనామ స్మరణతో పాటు భజనలతో ప్రతి పల్లె, వాడవాడ హోరెత్తనుంది. దశరా శరన్నవరాత్రులు అత్యంత ఘనంగా 9 రోజుల పాటు నిర్వహిస్తున్నప్పటికి ఈ ఉత్సవాలు పట్టణ ప్రాంతాలకే పరిమితమం. అయితే శ్రీరామనవమి వేడుకలు 9 రోజుల పాటు వాడవాడలో, పల్లెపల్లెలో జరగనున్నాయి. రామాలయాలు లేని గ్రామం ఉండడంటే అతిశయోక్తి కాదు. అత్యంత విశ్వాసం శ్రీరామునిపై ఉండడమే ఇందుకు తార్కాణం. శ్రీరామనవమి వేడుకల్లో శ్రీ మహావిష్ణువు దశావతారాలను కూడా కొన్ని ఆలయ కమిటీలు భక్తులను కనువిందు చేసేందుకు అలంకారాలు ఏర్పాటు చేస్తుంటారు. వేడుకల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు రాత్రుళ్ళ భజనలు, గుగ్గిళ్లతో కూడిన ప్రసాదం, పానకం భక్తులకు అందజేయడం జరుగుతుంది. శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నప్పుడు ఏ గ్రామానికి వెళ్ళినా రాత్రి సమయంలో ప్రతి గ్రామంలో ఉన్న రామాలయాల వద్ద కోలాహల వాతావరణం కనిపిస్తుంటుంది. ఈ శ్రీరామనవమి వేడుకల్లోనే సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా రామాలయ కమిటీలు నిర్వహిస్తుంటాయి. ఈ కళ్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు విరివిగా హాజరవుతుంటారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించడం ద్వారా కోరిన కోరికలు తీరతాయని, వివాహాలు కాని వారు కళ్యాణోత్సవం అక్షింతలు తలపై వేసుకోవడం ద్వారా వివాహాలు అవుతాయన్నది ఆర్యోక్తి. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆయా రామాలయ కమిటీలు వారివారి ఆనవాయితీ ప్రకారం శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యే మొదటి రోజు నుండి ఆఖరి రోజు వరకు ఏదో ఒక రోజు నిర్వహిస్తుంటాయి. ఒకో రామాలయం ఒకో రోజు సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నది. వారివారి వసతులను బట్టి ఆనవాయితీని బట్టి రామాలయాల్లో ఉదయం, సాయంత్రం, రాత్రుళ్ళ కూడా సీతారాముల కళ్యాణోత్సవం జరుపుతుంటారు. రాజంపేట పట్టణంలోని బండ్రాళ్ల వీధి, ఈడిగపాలెంలలోని రామాలయాల్లో చైత్రశుద్ధ పాడ్యమి నుండి (ఉగాది మొదలు శ్రీరామనవమి) నవమి వరకు గర్భజయంతులు జరుపుతుంటారు. కావున భద్రాచల సంప్రదాయానుగుణంగా రాజంపేట పట్టణంలో కార్యక్రమాలు నిర్వహించే రామాలయాలున్నాయి. శ్రీరామనవమి వేడుకలు జరిగే 9 రోజుల్లో పాల్గొనని కొందరు భక్తులు కళ్యాణోత్సవం నాడు జరిగే రోజు తప్పక రామాలయానికి చేరుకొని కళ్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటుండడం ఆనవాయితీ. అలాగే కళ్యాణోత్సవం అనంతరం సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం జరపడం ఆనవాయితీ. కొన్ని గ్రామాల్లో సీతారామలక్ష్మణులతో పాటు ఆంజనేయస్వామిని కూడా గ్రామోత్సవంలో ఊరేగిస్తారు. ఇందుకు కారణాలు విశ్లేషిస్తే శ్రీమద్రామాయణంలో సీతారాముల వివాహ సమయంలో ఆంజనేయస్వామి ఉండరని, రావణుడు సీతను అపహరించి తీసుకెళ్ళినప్పుడు సీతాన్వేషణలో రామలక్ష్మణులకు ఆంజనేయస్వామి మొదటిసారిగా తారసపడతారని కనుక సీతారాముల వివాహానంతరం జరిగే గ్రామోత్సవంలో ఆంజనేయస్వామిని ఉంచరని కొన్ని ఆలయ కమిటీలు పేర్కొంటున్నాయి.

### 8 దశాబ్దాల శ్రీ కోదండరామ మందిరం

రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెంలో అతి పురాతనమైన శ్రీ కోదండరామ మందిరం గత 8 దశాబ్దాలుగా భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తుతుంది. ఈ ఏడాది కూడా ఈ మందిరంలో ఉగాది నుండే నవ వసంతోత్సవాలు శ్రీరామనవమి వరకు జరుగుతున్నాయి. దీంతో సీతారాము కళ్యాణోత్సవం కూడా ఈ మందిరంలో ఆదివారం జరగనుంది. భక్తులను విశేషరీతిలో భక్తిసాగరంలో ముంచెత్తేలా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వాముల మూర్తులు ఈ మందిరంలో దర్శనమిస్తాయి. అత్యంత ఆధ్యాత్మిక చింతనతో ఈ మందిరంలో శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయి. ఈ కోదండరామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలే కాకుండా శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ధనుర్మాస పూజలు ఈ మందిరంలో అత్యంత ఘనంగా జరుపుతారు. ఈ మాసం మొత్తం సూర్యోదయాత్పూర్వమే మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెట్టడం, మాసం చివర్లో వచ్చే శనివారం శ్రీ గోదాదేవి, శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథస్వామి కళ్యాణోత్సవం వైభవంగా వేద పండితుల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణలతో నిర్వహించడం జరుగుతూ వస్తున్నది. ఇదే రీతిన పట్టణంలోని కొలిమివీధిలో కూడా శ్రీరామనవమి వేడుకలు నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు.



### బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో

# ముందుకు సాగుదాం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు



రాజంపేట అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీనవర్గాలు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా పని చేశారని పేర్కొన్నారు.స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా అనేక పదవులను సమర్థవంతంగా పోషించి,అటు రక్షణ మంత్రిగా,దేశానికి రక్షణగా శత్రుదేశాలకు దడ పుట్టించి,వ్యవసాయ మంత్రిగా దేశంలో కరువు సమయంలో ఆయన పని తీరు ప్రతి నాయకునికి ఆదర్శమని అన్నారు. అదే విధంగా వెనుకబడిన బీహార్ రాష్ట్రం నుంచి అట్టడుగు వర్గం నుంచి వచ్చి దేశం గర్వించదగ్గ నాయకునిగా ఎదిగిన ఆయన స్ఫూర్తి, పోరాట ప్రతిమ నేటి నాయకులందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తే భవిష్యత్తులో ప్రజలు గుర్తించదగ్గ నాయకులుగా ఎదుగుతారని చెప్పారు. అందుకు పూర్తిగా జగజ్జీవన్ రామ్ జీవన విధానం, రాజకీయ చరిత్ర, పేదల పట్ల ఆయన నిబద్ధత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు మణి ,సుబ్బనరసయ్య నాయుడు, మల్లెల సురేంద్ర, రేవూరి వేణుగోపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు, కళాధర్, పట్టాభిరాజు, సతీష్ రాజు, తులసి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రలో నిలిచిపోయేలా...

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం ఒంటిమిట్ట శ్రీరామ బ్రహ్మోత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఈ ఎడాది నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం బ్రహ్మోత్సవాలకు అంకరార్పణ జరగనున్న నేపథ్యంలో ఆయన శ్రీరాముని సందర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అందుబాటులో ఉన్న టిటిడి అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 11న జరిగే సీతారాముల కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్నారని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి ఏర్పాట్లు టిటిడి చేస్తుందని పేర్కొన్నారు. భక్తులు సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీహరి, డాక్టర్ శివ కుమార్, హరినాథ్ రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండ సమస్యలపై అధికారులతో డిప్యూటీ కలెక్టర్ సమీక్ష

జన్మభూమి సమస్యలు పరిష్కరిస్తా... డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్.



తంబళ్లపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కోటకొండ సచివాలయంలో శనివారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పెషల్ హెచ్ఓడి డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ తంబళ్లపల్లె ఈవో అండ్ పిఆర్డి దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో కోటకొండ సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై శాఖల వారీగా అధికారులను సమస్యలను అడిగి తెలుసుకుని ఆరా తీశారు. పంచాయతీలో తాగునీరు, మురికి నీటి కాలవలు, సిసి రోడ్లు, కచ్చా రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్వాడి పాఠశాలలు,కాంపౌండ్ వాల్స్, ఆస్పత్రి సమస్యలు, పక్కా గృహాలు, ఇంటి స్థలాలు, సచివాలయం కాంపౌండ్ వాల్, కోటకొండ తాండ పంచాయతీ భవనం, సిసి రోడ్లు, తాగునీరు, కాంపౌండ్ వాల్ ఇంకా పలు సమస్యలపై ఆరా తీసి సంబంధిత అధికారుల తో సమీక్ష జరిపి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటకొండ, తండాలలోని సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తన జన్మభూమి రుణం తీర్చుకుంటానని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఈ సమస్యలో ఏఈ లు వినోద్ కుమార్, సుజాత, ఏపీవో అంజనప్ప, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు. కోటకొండలో డిప్యూటీ కలెక్టర్ కు బ్రహ్మరథం... తంబళ్లపల్లి మండలం కోటకొండలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పెషల్ హెచ్ ఓ డి మధుసూదన్ రాకతో స్థానిక ప్రజలు పులకరించిపోయారు. ఆయనతో బాటు ఆయన కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అక్కడినుండి కాలినడకన గ్రామం మొత్తం కలియ తిరుగుతూ స్థానిక ప్రజలతో పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. అనంతరం పెద్దల సమాధుల వద్ద వారికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పెషల్ హెచ్ ఓ డి మధుసూదన్ రాకతో ఆ గ్రామ ప్రజలు సంతోషానికి అవధులు లేవు. ఆయన తమ సొంత గ్రామానికి రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అతను భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి నిరుపేదల సేవలు చేసి తమ జన్మభూమి కోటకొండ పేరును చిరస్థాయిగా నిలవాలని మనసారా ఆశీర్వదించారు.

# అందరూ ఆహ్వానితులే

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 5ప్రభాత వార్త

రాయచోటి పట్టణంలోని ఎన్జీవో, కోఆపరేటివ్ కాలనీ నందు ఉన్నశ్రీ విఘ్నేశ్వర, శ్రీ కోదండరామ సహిత శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో ఈనెల 6,వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గం.లకు జరుగు శ్రీరామనవమి మరియు కళ్యాణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు మంత్రివర్యులు సతీమణి శ్రీమతి హరితమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాములవారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి మరియు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులందరికీ భోజన వసతి కల్పించడం జరుగుతుందని స్వామి వారి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయవలసిందిగా హరితమ్మ , మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.



### మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ

# సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్

రాయచోటి ఏప్రిల్ 5 ప్రభాతవార్త



డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి సందర్భంగా, అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ .విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చెయ్యాలి. శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేతని, మంచి నాయకుడిగా ప్రజల మనసులో చిరస్మరణీయుడయ్యాడని, ప్రజాస్వామ్య భారతదేశంలో ఆయన మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలు అందించటమే కాకుండా ఉప ప్రధానిగా కూడవ్యవహరించారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం ఎనలేని పోరాటం చేశారని, భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, మంచి ప్రజానాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనాదక్షుడిగా ప్రజలచేత ఆప్యాయంగా "బాబూజీ" అని పిలిపించుకున్నారని, అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ . యం.వెంకటాద్రి ఏఆర్ ఆర్ఐలు, వి.జె.రామకృష్ణ, యం.పెద్దయ్య, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరమల్లయ్య, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మధు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొని ఘన నివాళులర్పించారు.

## సరదా కోసం ఈతకు వెళ్లి యువకుడు మృతి

**పులివెందుల,ఏప్రిల్5,ప్రభాత వార్త:**



సరదా కోసం ఈతకు వెళ్లి శివ (30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన పులివెందుల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నియోజకవర్గంలోని పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి పంచాయతీకి చెందిన కుమ్మరాంపల్లి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు బుజ్జమ్మల రెండవ కుమారుడు శివ అనే యువకుడు ఈతకు వెళ్లి మృతి చెందాడు. శివ పట్టణంలోని ఎస్బిఎస్ హోమ్ నీడ్స్ లో పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు .శనివారం ఇంటి గ్రామ సమీపంలో ఉన్న కాలువ నందు శివ స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి వెళ్లారు . ఈత కొట్టే సమయంలో ఫిట్స్ రావడంతో శివ నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు నీటిలో మునిగిన శివ ను బయటకు తీసే సరికి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో వారి కుటుంబంలో మృత్యు శోకంలో నిండిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు



**పులివెందుల,ఏప్రిల్ 5,ప్రభాత వార్త:**

ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. శనివారం శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల యందు ముందస్తు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లలచే లవకుశ వేషం వేయించి శ్రీరామునికి సంబంధించిన విషయాలను, విశిష్టత గురించి నృత్య రూపంలో ప్రదర్శించటం జరిగింది. శ్రీరామనవమి పండుగ సందర్భంగా పానకము, వడపప్పు, ప్రసాదంగా పంచడం జరిగినది. అదేవిధంగా ప్రీ ప్రైమరీ పిల్లలకు కలర్స్ డే నిర్వహించడం జరిగింది. పిల్లల తల్లితండ్రులు వివిధ రకాల కూరగాయలు ,పండ్లు, గ్రీన్ రంగులో ఉండే వస్తువులు అన్ని తీసుకువచ్చి ప్రదర్శించారు. గ్రీన్ డే విశేషం గురించి పచ్చదనం దాని ఆవశ్యకత గురించి తల్లితండ్రులకు . పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవి రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సమితి అధ్యక్షులు మరియు ప్రబంధ కారిణి సభ్యులు , ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

రంగసముద్రం గ్రామపంచాయతీ ఒకటవ సచివాలయం నందు పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి బాషా, సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కులంలో పుట్టిన వీరు స్వాతంత్ర సమరోద్యమంలో చురుకుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వంలో పలు శాఖలలో మంత్రిగా, దేశ మహోన్నత స్థానం అయినటువంటి ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తూ నిన్న జాతులకు అణగారిన దళిత వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్పూర్తిగా అనేక సేవలందించారని ఇటువంటి మహానుభావులను స్మరించుకోవటం మన కనీస బాధ్యత అని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వయిస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, తెలుగుదేశం నాయకులు తిరుమల శెట్టి సుబ్బారావు, ఎంపిటిసి ఇస్సాక్, తులసి సురేష్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, విలేజ్ సెక్రటరీ రాజీవ్ రెడ్డి సచివాలయం సిబ్బంది, దళిత నాయకులు పాల్గొన్నారు.

## గొడుగు ఖాజావలి మృతదేహానికికి నివాళు

**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:**



పుల్లివీడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త గొడుగు ఖాజావలి (42) పా ర్థిక దేహానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివీడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక గట్టి కార్యకర్తను. కోల్పోవడం జరిగిందని. వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్న ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్న వీరాభిమాని అన్నారు. బేస్తవారం రాత్రి తాను పండించిన మిరప పంటను మినీ ఆటోలో తీసుకుని పోతుండగా అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగిందని. మిరప పంట సరిగా పండక పండిన పంటకు గిట్టుబాటు లేక నాలుగు లక్షల రూపాయలు . అప్పు కావడం జరిగిందని అతని భార్య ఆవేదనతో అన్నారు. ఖాజావలికి.10. సంవత్సరాల వయసు కలిగిన ఒక అబ్బాయి. 5. సంవత్సరాలు వయసు గలిగిన మరో అబ్బాయి ఉన్నాడని. ఒక చిన్న రేకుల షెడ్ లో కాపురం ఉన్నాడని వారి కుటుంబానికి ఖాజావలి చనిపోవడం వల్ల వారి కుటుంబం అనాధ కుటుంబం గా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నాగార్జున రెడ్డి అన్నారు.

## వాహనదారులకు రోడ్డు భద్రత గురించి అవగాహన

**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:**




పోరుమామిళ్ల సీఐ, సిబ్బంది శనివారం పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ నందు రోడ్డు భద్రత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అతివేగంగా వెళ్లకూడదని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించినట్లయితే 1000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వాహనదారులకు తెలియజేశారు.

## బావిలో ఈత కొడుతూ ఫిట్స్ రావడంతో విద్యార్థి మృతి

**సిద్దవటం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

మండలంలోని ముమ్మడిగుంటపల్లి వ్యవసాయ పొలాల్లోని బావిలో ఈత కొడుతూ బయటికి రాగానే ఫిట్స్ వచ్చి పదో తరగతి విద్యార్థి తమ్మిశెట్టి శ్రీనివాసులు(16) మృతి చెందాడు. బంధువుల కథనం మేరకు ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లి గ్రామానికి విద్యార్థి శ్రీనివాసులు గ్రామస్థులు, స్నేహితులతో కలిసి శనివారం ముమ్మడిగుంటపల్లి వ్యవసాయ పొలాల్లోని బావిలో ఈత కోసం వచ్చాడన్నారు. ఈత కొడుతూ బయటకు రాగానే ఫిట్స్ వచ్చి మృతి చెందాడన్నారు.

## వైసీపీ మండల బిసి సెల్ అధ్యక్షులుగా రెడ్డివీరే గౌడ్

**రామసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



మండల వైసీపీ మండల బిసి సెల్ అధ్యక్షులుగా ఊలపాడు గ్రామ పంచాయతీ గంపసపల్లె గ్రామానికి చెందిన రెడ్డివీరే గౌడ్ ను నియమించారు.వైసీపీ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వారు ఉత్తర్వులు శనివారం జారిచేశారు. రెడ్డివీరేగౌడ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ ఆదేశాలుమేరకు గ్రామ స్థాయి నుంచి వైసీపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## మైనార్టీ అధ్యక్షులుగా సందూరి సర్దార్ బాషా

**రామసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



రామసముద్రం మండల వైసీపీ మండల మైనార్టీ అధ్యక్షులుగా పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సందూరి సర్దార్ బాషా ను నియమించారు.వైసీపీ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వారు ఉత్తర్వులు శనివారం జారిచేశారు. సర్దార్ భా షా మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతున్నానన్నారు.పార్టీ ఆదేశాలుమేరకు గ్రామ స్థాయి నుంచి వైసీపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## శ్రీరామనవమికి ముస్తాబైన రామాలయాలు

**గాలివీడు, ఏప్రిల్ 5(ప్రభాతవార్త):**



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాడవాడలా వేడుకలకు రామాలయాలు ముస్తాబవుతున్నాయి. మండల కేంద్రంలోని గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయం ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆలయం వద్ద చలువ పందిల్లు, తాగునీటి వసతి, అన్నప్రసాదాల వితరణ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కళ్యాణం సందర్భంగా ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. బెల్లం, మిరియాలు కలిపి తయారుచేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనందున పానకం, వడపప్పు భక్తులకు అందుబాటులో ఉంచుతామన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**గాలివీడు, ఏప్రిల్ 5(ప్రభాతవార్త):**

విద్యుత్ ఒప్పంద కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 7వ తేదీన తిరుపతి సీఎండీ కార్యాలయం వద్ద జరగబోవు ధర్నాను నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాయచోటి డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్మికులందరికీ 2022 పీఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించాలని, ప్రతీ సబ్‌స్టేషన్లో వాచ్‌మెన్ నియమించాలని, 10 సంవత్సరాల సర్వీస్ ఉన్న వారికి సర్వీస్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## 27న తంగాల వెంకటేశ్వర్లు విద్యాదీవెన స్కాలర్‌షిప్ టెస్ట్

**గాలివీడు, ఏప్రిల్ 5(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని గాలివీడు గేటు సమీపంలో ఉన్న రేస్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న తంగాల వెంకటేశ్వర్లు విద్యాదీవెన స్కాలర్‌షిప్ టెస్ట్‌ను ఏప్రిల్ 27న నిర్వహిస్తున్నట్లు రేస్ సంస్థ డైరెక్టర్ తంగాల వెంకటరత్నం పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు ఏప్రిల్ 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే సమ్మర్‌లో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల కోసం ఏప్రిల్ నెల 11వ తేదీ నుండివివిధ కోర్సుల్లో కంప్యూటర్‌పై శిక్షణ కొరకు స్పెషల్ బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నామని ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వచ్చే నెల మే 1 నుండి ప్రత్యేక బ్యాచ్‌ను రేస్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ నందు ప్రారంభించబడునని తెలియజేశారు. ఈ సదావకాశాన్ని గాలివీడు మండల విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకొని కంప్యూటర్‌పై నిర్వహించే పోటీ పరీక్షలు సులువుగా రాయుటకు కంప్యూటర్ శిక్షణ ఎంతో ఉపయోగకరమన్నారు. మరిన్ని వివరాలకు 9100067433 సంప్రదించవలసినదిగా కోరారు.

## భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

**కురబలకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

భవన నిర్మాణాలకు గ్రామ పంచాయితీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అంగళ్ళు గ్రామ సెక్రటరీ టి.ఉదయ్‌కుమార్ తెలిపారు. భవన నిర్మాణాలు అనుమతులు లేకుండా నిర్మిస్తే ఎలాంటి సౌకర్యాలు కల్పించమని గ్రామసెక్రటరీ చెప్పారు. భవన నిర్మాణ యజమానులు మొదట గ్రామ పంచాయితీ ఇంటిప్లాన్ అప్రూవల్ చేసుకొన్నచో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**




రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ బిల్లును ఆదిలోనే వ్యతిరేకించాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఇస్లాంపురం వీధిలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును ఆదిలోనే వ్యతిరేకించాలని, ఇది ముస్లింలను అణగదొక్కాలనే కుట్ర అన్నారు. ఇప్పుడు స్పందించకపోతే భవిష్యత్తు తరాలకు మోసం చేసినవాళ్ళం అవుతామని, ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురుచూడకుండా అందరం కలిసి కట్టుగా పోరాడి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ బిల్లును ఉపసంహరించుకునేలా చేద్దామని పిలుపునిచ్చారు. మసీదులకు వచ్చి ఇఫ్తార్ విందులు చేసిన నాయకులు రేపటి రోజు ఆ మసీదు మీదేనని నిరూపించోకోండి అని అంటారని తెలిపారు. ముస్లిం శ్రేయస్సు ఈ బిల్లు అని చెప్పేవారు వారి పార్టీల్లో ఎంతమందికి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా చేసారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎస్సైని ఘనంగా సత్కరించిన టీడీపీ నేతలు

**సిద్దవటం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

నూతన మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మహమ్మద్ రఫీని మండల టీడీపీ నేతలు సత్కరించి గజమాలలు వేశారు. సిద్దవటం మండల ఎస్సైగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ రఫీని శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల టీడీపీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించి గజ మాలలు వేశారు.

## ఇచ్చిన అప్పు అడిగినందుకు వ్యక్తిపై దాడి.

**కలకడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

ఇచ్చిన అప్పు అడిగినందుకు వ్యక్తిపై దాడి చేసిన సంఘటనమండలంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని నవాబుపేట పంచాయతీ మండెం వారి పల్లికి చెందిన రవీంద్రారెడ్డి అను అతను రమణారెడ్డి దగ్గర 50వేల రూపాయలు లను అప్పుగా తీసుకుని చిత్తూరు జిల్లా కల్లూరికి చెందిన భాషకు అప్పుగా ఇచ్చినట్లు తెలిపారు ఈ క్రమంలో రవీంద్రారెడ్డి తన బావి దగ్గర నుండి నడుచుకుంటూ ఇంటికి వెళుతూ ఉండగా రమణారెడ్డి ఫోన్ చేసి 50వేల రూపాయలు ఇవ్వమని అడగగా ఈ విషయం ఇద్దరు ఫోన్లో లో తిట్టుకుంటూ రవీంద్రారెడ్డి నీ ముని రెడ్డిని అతని ఇంటి దగ్గరకు వచ్చి ఫోన్ కట్ చేసి జోబులో పెట్టుకో ముని రెడ్డి అతని కొడుకు భార్య మమ్మల్ని తిడుతున్నాడు అని రవీంద్రారెడ్డిని కిందపడేసి కాళ్లతో చేతలతో కొట్టి కింద పెదవు రక్త కాయం నోటిలో కింది భాగంలో రెండు పళ్ళు ఒడిపోయే రక్తం కారుతుండగా వాళ్ల ఊరు వారు వచ్చి సర్దుబాటు చేసి వైద్యశాలకు పంపించినట్టు తెలిపారు. అనంతరం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## అరటిపంట నష్టం ప్రభుత్వం దృష్టికి



**రైల్వే కోడూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

రైల్వే కోడూరు మండలంలో అనంతరాజుపేట తుంగవాండ్ల పల్లె గ్రామాలలో గురువారం వీచిన పెనుగాలులకు అరటిపంట నేలమట్టమైన విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ సంబంధిత ఉద్యాన శాఖ అధికారులతో పర్యటించి పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని శ్రీధర్ తెలిపారు. మండలంలో వందలాది ఎకరాలు అరటిపంట పూర్తిస్థాయిలో నష్టాన్ని మిగిల్చిందని అన్నారు. సందర్శించి నష్టం వివరాలను నమోదు చేసి వెంటనే ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి ప్రతి రైతుకి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులకు అండదండలతో నష్టపరిహారాన్ని అందజేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు ఆసియా, భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, ఉడుము శివారెడ్డి,జనసేన నాయకులు మణి పి సి ఎం బ్రదర్స్ ముద్దపోలు సభాపతి ఆకేపాటి సుకుమార్ రెడ్డి, వెంకటరామరాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### మైనర్లకు వాహనాలు ఇస్తే

## తల్లితండ్రులపై కేసు నమోదు

**రైల్వే కోడూరు ఏప్రిల్ 5 ప్రభాత వార్త...**



రైల్వే కోడూరు మండలంలో ఉన్న వాహనదారులు తమ పిల్లలకు అనగా మైనర్లకు వాహనం ఇచ్చి బజారులోకి వస్తే తప్పక కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ బాబు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డిఎస్పి సీఐ ఆదేశాల మేరకు మైనర్లు వాహనాలను నడపరాదని ఈ విషయాన్ని తల్లితండ్రులు గుర్తించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఏదైనా ప్రమాదవశాత్తు జరిగితే వాహన యజమాని పై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జయంతి



**రైల్వే కోడూరు ఏప్రిల్ 5 ప్రభాత వార్త...**

రైల్వే కోడూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు బాబు జగజ్జీవన్ రావు 117వ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ యువత జగజ్జీవన్ రావ్ చేపట్టిన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. దేశంలో ఎంతోమంది ముఖ్య నాయకుల్లో జగజ్జీవన్ రావు కూడా అత్యంత ముఖ్యమైన నాయకులని వారు పేర్కొన్నారు.ప్రతి ఏటా ఆయన జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగే శివయ్య, భరత్ కుమార్, సిహెచ్ రమేష్, నాగేంద్ర, రామకృష్ణయ్య,దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల కవితా చెంగల్ రెడ్డి,మైనారిటీ నాయకులు ముజీబ్, కోడూరు మస్తాన్,ఎస్ ఏ అబ్దుల్ రావు, దమ్ము రఘు,లక్ష్మయ్య, గణేష్ జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు

## ఘనంగా బాబు జగజ్జీవన్‌రాం జయంతి.

**తంబళ్లపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం దివంగత దేశ ఉప ప్రధానమంత్రి, కేంద్ర మంత్రిగా సేవలందించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తాసిల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వేట మల్లికార్జున ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన దేశానికి చేసిన సేవలతో పాటు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శవంతంగా నిలిచినట్లు కొనియాడారు. ఓ సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్డు కోఆర్డినేటర్ నరసింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపీదిన్నె మల్లికార్జున, ఎస్టి సంఘ నాయకుడు రఘుపతి, మండలంలోని బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కి ఘనంగా నివాళులు

**సిద్దవటం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**



మండలంలోని పోలీసు పటాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండలంలోని భాకరాపేట సమీపాన ఉన్న 11వ పోలీసు పటాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక సందర్భంగా ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి కమాండెంట్ ఆనంద్‌రెడ్డి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటాలు త్యాగాలు మరిచిపోని విషయమని స్వాతంత్ర్య సమరయోధుడుగా దేశ ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, డి.ప్రసాద్, వెంకటరెడ్డి, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి



**సుండుపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

భారత దేశ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్ జీవన్ రావు జయంతి సుండుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హాస్పిటల్ సిబ్బంది, ఎం.ఆర్ పి ఎస్. నాయకుల, మాల మహానాడు నాయకులు మరియు ఉపాధ్యాయులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీచర్ నాగార్జున మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా మరియు రైల్వే శాఖ మంత్రిగా గొప్ప పదవులు చేసి బడుగు బలహీన వర్గాల కొరకు ఎంతో కృషి చేశారని తెలిపారు .టీచర్ చెంద్రాయుడు మాట్లాడుతూ ఆయన ఆశయాలు జాతికి ఎంతో స్ఫూర్తిదాయకమని, వాళ్ళ ఆశయాలు కొనసాగించాలని సందేశాన్ని తెలియజేశారు. గొల్లపల్లి నాగరాజ మాదిగ మాట్లాడుతూ రేపు 14వ తేదీ జరిగే అంబేద్కర్ జయంతిని కూడా ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యొక్క ఉనికిని కాపాడుకోవాలని వారి అభివృద్ధికి తోడ్పడిన మహా నాయకులను స్మరించు కోవాలని తెలియజేశారు. తర్వాత ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు వీరనాగయ్య మాట్లాడుతూ ఏప్రిల్ గొప్పతనం గురించి 5వ తేదీ జగ్జీవన్ రావు జయంతి అదే విధంగా 10వ తేది జ్యోతిరావు పూలే జయంతి 14వ తేదీన అంబేద్కర్ జయంతి ఈ నెల లోనే ఈ మహనీయుల జయంతులు రావడం, గొప్ప సందేశంతో సంఘం శరణం గచ్ఛామి బుద్ధం శరణం గచ్ఛామి అనే నినాదంతో యావత్ ప్రపంచానికి శాంతి సందేశం పంపినటువంటి మహా నాయకులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.ఆర్.పి.ఎస్ మండల నాయకులు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కె వి రమణయ్య, ఎం ఆర్ పి అధ్యక్షులు మహాదేవ మాదిగ, ఎం .ఎస్.పి అధ్యక్షులు పల్లం నాగేంద్ర మాల, టీచర్ నాగరాజ, వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సర్పంచ్ ఫిర్యాదుతో హద్దులు ఏర్పాటుకు సర్వే

**సిద్దవటం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**



గ్రామ మహిళా సర్పంచ్ ఫిర్యాదుతో స్మశాన స్థలం, రహదారి హద్దులు ఏర్పాటు కోసం శనివారం సర్వే నిర్వహించారు. మండలంలోని పెద్దపల్లె గ్రామ మహిళా సర్పంచ్ తుర్రా చిన్నక్క, శివునిపల్లె, మిట్టపల్లె గ్రామాలకు చెందిన స్మశాన స్థలం అన్యాక్రాంతం చేశారని స్మశాన స్థలం మరియు రహదారి ఏర్పాటుకు సర్వే నిర్వహించాలని మే 30వ తేదీ ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతకు ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 116, 117, 118, పెద్దపల్లి గ్రామ పంచాయతీ చుట్టుపక్కల ఉన్న రైతుల భూ యజమానులకు సర్వే నిర్వహించేందుకు నోటీసులు జారీ చేసి శనివారం స్మశాన స్థలం మరియు రహదారి ఏర్పాటుకు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సర్వేయర్ నరేష్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఫిర్యాదుతో అధికారుల ఆదేవాలతో స్మశాన స్థలం, రహదారి కోసం హద్దులు ఏర్పాటుకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి..

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 5 ప్రభాతవర్త:**



డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో మహానాయకుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని విశేషంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాధ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యోపన్యాసం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాలను ప్రస్తావిస్తూ, నేటి యువత ఆ మహానేత ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సంఘీభావం, దేశసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవితేజ, సయ్యద్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక విద్యకు శ్రీకారం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**



వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పద్ధతిని అమలు చేస్తున్నామని బాలాజీ హైస్కూలు డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బాలాజీ హైస్కూలు నందు కరస్పాండెంట్ బైరెడ్డి దీప్తి నిఖిలారెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఒత్తిడి లేకుండా, శారీరక శ్రమను తగ్గించేందుకు మేము ప్రవేశపెట్టబోయే కరికులం ఉపయోగపడుతుందన్నారు. లీడ్ ఇంటిగ్రేటెడ్ కోర్సు ద్వారా జమ్మలమడుగులో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయుల నైపుణ్యంతో పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను మరింత బయటికి తీసేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంపూర్ణ అభ్యసన పద్ధతుల వలన విద్యార్థులు అర్థం చేసుకొని భవిష్యత్తులో దానిని మరిచిపోకుండా ఉంటారన్నారు. లీడ్ ప్రోగ్రామర్ నిశాంత్ తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పడం జరిగింది. ఒక విద్యార్థి ఒకటిన్నర విద్యా సంవత్సరంలో ఎంత జ్ఞానాన్ని పొందుతారో అంత జ్ఞానాన్ని ఒక ఏడాదిలోనే పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏట ప్రసాద్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యమిత్ర, ప్రిన్సిపల్ శిరీష, భరత్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు ఖాసీం, ప్రసాద్, హృషీ, సంపూర్ణ, నాగవేణి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ వాహనాల రైడర్‌ల నుంచి ప్రాణ రక్షణ కల్పించండి

**మైదుకూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**



పట్టణంలో ప్రధాన రోడ్లపై నడిచి ప్రయాణించే ప్రయాణికులకు డ్రైనేజ్ పక్క దారి లేకుండా వ్యాపారాలు నిర్వహించే తోపుడుబండ్ల వ్యాపారులనుంచి, అధిక స్పీడుతో, హారన్లతో నడిపే యువ బైక్ రైడర్ ల నుంచి రక్షణ కల్పించాలని మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరికి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏ.వి.రమణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రోడ్లు వెడల్పుగా ఉన్న ఎవరి వ్యాపార సముదాయం ముందు వారు డ్రైనేజీ పైన ఆక్రమించుకొని వారి వ్యాపారాన్ని నిర్వహించుకుంటే డ్రైనేజీ నుండి తారు రోడ్డు వరకు ఉన్నటువంటి పది నుంచి 20 ,30 అడుగుల ప్లేసును తోపుడు బండ్ల వారు, ఇతర వివిధ రకాల వ్యాపారులు రోడ్డుపైనే వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ప్రయాణికులు సైడు నడిచి వెళ్లాలన్న, ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు సైడ్ నిలబడేందుకు కూడా ప్లేస్ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అలాగే బైకుల పైన యువకులు శైలంచర్లు లేకుండా, హారన్లతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున పై సమస్యపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం వినతి పత్రం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంజీవ రాయుడు,రామ్మోహన్ , శ్రీనివాసులు, రామాంజనేయరెడ్డి, ఆనందరావు, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికి పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రతి భక్తుడికి సీతారాముల కల్యాణం తలంబ్రాలు, టిటిడి జేఈఈ వీరబ్రహ్మం




ఒంటిమిట్ట రామాలయంలో ఏర్పాటు ప్రశ్నిస్తున్న టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, అధికారులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

ఈనెల 11న జరిగే ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో వి వీరబ్రహ్మం తెలిపారు. ప్రతిభక్తునికి ముత్యాల తలంబ్రాలు అన్నప్రసాదాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తిలకించేలా 15 ఎల్ ఈడీ స్క్రీన్ లు, ఆలయం, కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సిసి కెమెరాలు, 3 డ్రోన్ లు, 3 కంట్రోల్ రూమ్ లు, దాదాపు 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ డి పీపీ (18), దాస సాహిత్య ప్రాజెక్టు (4,) అన్నమాచార్య ప్రాజెక్టు (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ, పోలీసులు, టిటిడి అధికారులతో కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాట్లను జేఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఎర్విన్, టిటిడి సీఈ టి వి సత్యనారాయణ, ఎస్ ఈ ఎలక్ట్రికల్ శ్రీ వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి కెఎల్ ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, సెల్వం, శివప్రసాద్, ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చైత్ర మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**గోపవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



మండలంలోని వల్లెల వారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ఆరంభంతో మొదటి శనివారం సందర్భంగా స్వామి వారికి వేకువ జాము నుంచి ప్రత్యేక అభిషేక కార్యక్రమం జరిగినది. తదుపరి స్వామి వారు ప్రత్యేక అలంకారము తో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. భక్తులు మాట్లాడుతూ ప్రతి శనివారం ఇక్కడ అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరుగుతుందని, వీటిని తిలకించేందుకు తాము వస్తుంటామని తెలిపారు. అంతేగాక స్వామి వారిని ప్రత్యేక ఆకర్షణ రీతిలో అలంకరించడం తమకెంతో ఆనందాన్నిస్తుందని తెలియజేశారు. అలాగే ఇక్కడ స్వామివారి తాంబూలం అందజేసి సమస్యలను పరిష్కరిస్తూ ఉండడం తమకు సంతోషాన్నిస్తుందన్నారువేద పండితులు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకంగా క్షీరాభిషేకం కలదని, క్షీరాభిషేకం లో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి పలు రకాల దోశ పరిహారాలు అలాగే పూర్వజన్మ సుకృత ఫలాలు అందుతాయి అని, అలాగే ఆ సూర్య భగవానుని సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియజేశారు. అభిషేకంలో పాల్గొనదలచిన భక్తులు ఉదయం 5:00 కి ఆలయం వద్ద కు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సకుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీర్వచనం పొందగలరని తెలిపారు. శనివారం నాటి అన్న ప్రసాద కార్యక్రమం లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## వరకట్న వ్యాజ్యాల్లో నిందితుడి చర్యలను
# స్పష్టంగా రుజువు చేయాలి

(అర్ధాంగి మరణం కేసులో వాదిని నిర్దోషిగా విడుదల చేసిన సుప్రీం కోర్టు)

**బద్వేలు, ఏప్రిల్ 05 ప్రభాతవార్త :**

వరకట్న మరణం, వేధింపుల వ్యాజ్యాల్లో నిందితుడు క్రూర చర్యలకు పాల్పడినట్లు సుస్పష్టంగా రుజువు చేసే సంఘటనలను ప్రస్తావించినపుడే నిందితుడిని దోషిగా నిర్ధారించగలమని దేశ అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. వరకట్న వేధింపులకు పాల్పడి తన భార్య మరణానికి కారకుడైన వ్యక్తిని క్రింది కోర్టు దోషిగా ఖరారు చేస్తే నిర్దోషిగా సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఇలాంటి వ్యాజ్యాల్లో విచారణ కోర్టులు అనగా ట్రయల్ కోర్టులు పదేపదే ఒకే తప్పిదం చేస్తున్నాయని ధర్మాసనం పేర్కొనింది. సెక్షన్-304(బి) క్రింద నమోదైన వ్యాజ్యాల్లో ఉండవలసిన అంశములను కోర్టు గుర్తు చేస్తూ నిందితుడు వరకట్నం డిమాండ్ చేశాడని పేర్కొన్న మృతురాలి తల్లి అతడు వరకట్న వేధింపునకు పాల్పడినట్లు తెలిపే ఒక్క ఉదంతాన్నీ పేర్కొనలేదని స్పష్టం చేసింది. ప్రాసిక్యూషన్ అనుమానానికి తావులేని విధంగా నిందితున్ని దోషిగా నిరూపించలేకపోయిందని అభిప్రాయపడుతూ భర్త లేదా అతని సంబంధీకులు బాధితురాలిపై క్రూర చర్యలకు పాల్పడటానికి సంబంధించిన సెక్షన్-498(ఎ) వరకట్న మరణానికి సంబంధించిన సెక్షన్-304(బి) క్రింద నిందితునిపై మరియు అతని తల్లిదండ్రులపై కేసు నమోదు కాగా నిందితుడిని, తల్లిదండ్రులను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. (కరణ్ సింగ్ ఎదిరి స్టేట్ ఆఫ్ హర్యాన, క్రిమినల్ అప్పీల్ నెం.1076 ఆఫ్ 2014).

## మిట్స్ విద్యార్థులకు బ్యాంకు పరివర్థన స్కాలర్‌సిప్‌లు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కురబలకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

మిట్స్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పరివర్థన స్కాలర్ షిప్‌లు మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎంసిఏ, ఎంబిఏ చదువుతున్న 41మంది విద్యార్థులకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పరివర్థన యొక్క ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్టు స్కాలర్‌షిప్‌లు అందాయని ఆయన తెలిపారు. మెరిట్‌కమ్‌లీడ్ ఆధారిత స్కాలర్‌షిప్ పోస్టుగ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అభ్యసించే విద్యార్థులకు ఈ స్కాలర్‌సిప్‌లు వచ్చాయని తెలిపారు. ఈ పథకం కింద ముగ్గురు ఎంబిఏ విద్యార్థులకు రూ.75వేలు చొప్పున, 37మంది ఎంసిఏ విద్యార్థులకు ఒక్కరికి రూ.35వేలు, బిటెక్ విద్యార్థికి రూ.50వేలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఆ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, అధ్యాపకులు అభినందించారు.

## రహదారి గుంతలమయం

అదమరిస్తే అంతమయం.



**తొండూరు ఏప్రిల్ 5(ప్రభాతవార్త):**

స్థానిక తొండూరు మండల పరిధిలోని కృష్ణగారి పల్లె గ్రామ సమీపాన ప్రధాన రహదారి యందు రోడ్డుపై గుంతపడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ పెద్ద వాహనాలు సైతం గుంతను దాటాలంటే భయాన్ని తలపిస్తుంది ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పించబోయి అక్కడ గుంత యందు వేసిన రాళ్లను తప్పించబోయి కొంతమంది వాహనదారులు కిందపడి మూగ దెబ్బలు ,కాళ్లు చేతులు విరుగుతున్న కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అన్నట్లు రహదారి అధ్వాన్నంగా తయారయిందని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకుని దానిని సరి చేయవలెనని ప్రజలు కోరుచున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్న చెలగాటమాడుతూ రోడ్లను గుంతల మయంగా ఉన్నా కూడా ఏ అధికారి అటువైపు చూడడం లేదు కావున అధికారులు తక్షణము స్పందించి వాటిపై తగు చర్యలు తీసుకుని బాగు చేయవలెనని ప్రజలు భిన్నాభిప్రాయాలు తెలియజేస్తున్నారు.

# సాధారణ కాన్పులపై గర్భిణీలకు అవగాహన

**లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 05, ప్రభాత వార్త**




గర్భిణీలకు సాధారణ ప్రసవాలు అనేక రకాల లాభాలను అందిస్తాయని అవే శ్రేయస్కరమని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిని గైనకాలజిస్టు డాక్టర్ నీలోఫర్ బేగం పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూలివీడు, దేవలంపల్లి, కోనంపేట, రామాపురం పి ఎస్ సి ల పరిధిలో ఉన్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు గర్భిణీ తో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రసవాలు జరిగితే తల్లి శరీరానికి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రసవం తర్వాత గరిష్టంగా ఒక రోజు లేదా రెండు రోజుల్లోనే తల్లులు ఇంటికి వెళ్లవచ్చని చెప్పారు. మరోవైపు సిజేరియన్ ప్రసవాలు జరిగితే ఆసుపత్రిలో వారం రోజులపాటు ఉండాల్సి వచ్చి, కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతుందని వివరించారు. అంతేకాకుండా, సాధారణ ప్రసవం వల్ల పుట్టే శిశువులలో రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండే అవకాశముందని, అందువల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని వైద్యులు వివరించారు. గర్భిణీలు ప్రతి నెల గైనకాలజిస్టును సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకొని, సూచనలను పాటించాలన్నారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాల్లో అన్నీ సాధారణ ప్రసవాలుగా జరిగినందుకు గర్వంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ విజయానికి వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే సాధ్యమైందన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు సులోచనరెడ్డి, కీర్తి, నిషార్ అహమ్మద్, జీవన్ కుమార్, భరత్, రెడ్డికృష్ణ, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవి వేడుకలకు సర్వం సిద్ధం

**మైదుకూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మైదుకూరు శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో సీతారాముల వారికి కల్యాణ జరపనున్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా, అందరికీ పానకం వడపప్పు సిద్ధం చేయనున్నారు. అంతేకాకుండా మైదుకూరు మున్సిపాలిటీలో కడప రోడ్డు రాముల గుడి, పట్టణ పాతూరి గ్రామంలో రాములవారి దేవస్థానం, శ్రీరామ నగర్, గాంధీనగర్ రాములవారి గుడి, విజయనగర్ కాలనీ, నంద్యాల రోడ్డు పార్వతీ నగర్, మున్సిపాలిటీ గ్రామాలలో ఇతర చోట్ల శ్రీరామనవమి సందర్భంగా గ్రామాలలో విగ్రహ ఉత్సవాలతోపాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడంతోపాటు సాయంత్ర వేళ గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమాలు, కోలాటం, భజనలతో పాటు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరపడానికి పెద్దల సమక్షంలో సిద్ధం చేశారు. శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి, సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గం. నుంచి 10 గంటల నడుమ శ్రీరామ శోభాయాత్రకు ఏర్పాట్లు నగరంలో ఏటా ప్రతిష్ఠాత్మకంగా జరిగే శ్రీరామనవమి శోభాయాత్ర వేడుకల సందర్భంగా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.

**శ్రీరామ నవమి విశిష్టత:**

శ్రీరాముడు త్రేతాయుగంలోని గురువారం రోజున చైత్ర శుక్ల నవమినందు కర్కాటక లగ్నంలో జన్మించినట్టుగా పురాణాలు చెబుతున్నాయి, శ్రీరామ నవమి రోజున రామనామస్మరణం చేయడం, రామకోటి వంటివి రాయడంవల్ల అత్యంత పుణ్యఫలం కలుగుతుందని పురాణాలు తెలుపుతున్నాయి.

## నేడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

**దువ్వూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోనూ అలాగే ఎంకుపల్లె, పెద్ద జొన్నవరం, గుడిపాడు తదితర గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి సంధర్భంగా దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దువ్వూరు కు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12గంటల లోపల వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే దువ్వూరు, గుడిపాడు, ఎంకుపల్లె గ్రామాల్లోని శ్రీ సీతారాముల దేవాలయాల్లో కళ్యాణాలు నిర్వహించేందుకు గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు. అలాగే అన్ని దేవాలయాల్లో మధ్యాహ్నం అన్నదాన కార్రక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విశ్వంలో వీడ్కోలు ఆడియోస్ 2కె-25



చిత్ర బృందంతో కలసిన ఛైర్మెన్

**కురబలకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, ఎంబిఏ విద్యార్థులకు వీడ్కోలు, ఆడియోస్ 2కె-25 ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించగా అకడమిక్, ఆటల పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఛైర్మెన్, ప్రిన్సిపాల్ రమణారెడ్డిలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోటివేటర్ రామ్మూర్తి విద్యార్థులకు దిశ, నిర్దేశం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, అధ్యాపకులు, ఎల్‌సిసి చిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం




**రాయచోటి ఏప్రిల్ 05ప్రభాత వార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని.. ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జేసి నివాళులు అర్పించారు. అనంతరం జేసి మాట్లాడుతూ సమతావాది, మానవతావాది, సుపరిపాలనాదక్షుడు డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికిమహోన్నతమైన సేవ చేశారన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన డా. బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచి ధర్మ ప్రవర్తన, గురువుల ఎడల భక్తి భావాలు కలిగి ఉండేవారన్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా మూడు దశాబ్దాలకు పైగా దక్షతతో దేశానికి ఎంతో సేవ చేశారని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 1971 లో భారతదేశానికి మరియు పాకిస్తాన్ కి మధ్య జరిగిన యుద్ధ సమయంలో బాబు జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం పట్ల అదే స్ఫూర్తిని జిల్లా ప్రజలందరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జయప్రకాశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రుద్ర హోమం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం వచ్చిన సందర్భంగా శనివారం ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు నిర్వహించారు.

**ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు..**

శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ అభయ వరద శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారికి త్రయాహ్నిక దీక్షతో వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు కార్యక్రమములలో భాగంగా విశ్వక్సేనారాధన, స్వస్తి, పుణ్యాహవచనం, పంచగవ్యము, దీక్షాధారణ, అంకురార్పణ, మంటపార్చన, అగ్ని ప్రతిష్ఠాపన, దీక్షాహోమాలతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రాచార్యులు, ఆలయ ఛైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం పాల్గొన్నారు.

## ట్రాఫీక్ నియంత్రణకు చర్యలు



**దువ్వూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వివిధ రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఇడమడక తనిఖీ కేంద్రం వద్ద వాహణాలు తనిఖీ చేసే సమయంలో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు డ్రమ్ములతో పాటు స్టిక్కర్‌లు ఏర్పాటుచేశామన్నారు. దీంతో వచ్చే వాహణాలు స్టిక్కర్లను గమనించి వేగం తగ్గించుకొని పోవలసి ఉంటుందన్నారు. అలాగే వివిధ చోట్ల స్టిక్కర్‌లతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశామన్నారు. ఎక్కువగా క్రాసింగ్ రోడ్ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టామన్నారు. అందుకు అనుగుణంగా జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధణలు పాటిస్తూ ప్రయానించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు

**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

సింగల్ యూజ్ ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయం ఏమేమి వాడాలో ప్రభుత్వం స్పష్టంగా తెలియజేసినప్పటికీ చాలామంది సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జనతా హోటల్ వారికి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడడం గుర్తించి పదివేల రూపాయలు జరిమానా విధించడం జరిగినదన్నారు. అలాగే ఫంక్షన్‌లలో, కళ్యాణ మండపాలలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ బదులు ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయాలు వాడుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది. బద్వేల్ పురపాలక సంఘం నందు ప్లాస్టిక్ పట్టుబడితే వాటిని స్వాధీన పరుచుకొని సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించి శాస్త్రీయ పద్ధతుల్లో నాశనం చేయడం జరుగుతుందనీ, సిబ్బంది కూడా ఎట్టి పరిస్థితుల్లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా నియంత్రణ కొరకు తరచుగా తనఖీలు చేస్తూ ఉండాలి.ఇందులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సిబ్బంది పైన చట్టపరమైన చర్యలు తప్పన్నారు. ఇందులో భాగంగా 24 మంది సెక్రటరీ లతో టీమ్ కు ఆరుగురు చొప్పున నాలుగు టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, పురపాలక సంఘం నందు ప్రతి ఒక్కరు సింగల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా పార్సిల్ లు మొదలగునవి ఇస్తే ప్రజలు కూడా తిరస్కరించాలన్నారు.



## సింహవాహనంపై రఘురాముడు

వైభవం కల్పవృక్ష వాహనం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**వాల్మీకిపురం, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: :**

వాల్మీకి క్షేత్రంలోని వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరామస్వామి విశ్వావసు నామ సంవత్సర సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం స్వామివారు కల్పవృక్ష, సింహవాహనాలపై అధిరోహించి భక్తులను కటాక్షించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్వాలంకారశోభిత్కులైన సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముడిని కల్పవృక్ష వాహనంపై అధిష్టించి తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. తదుపరి స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవమూర్తులకు ఉయ్యాల మండపంలో ఊంజల్ సేవ జరిగింది. రాత్రి 8గంటలకు ఉత్సవమూర్తులకు సింహవాహనంపై మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మీ, సూపరింటెండెంట్ మునిబాలకుమార్, సలహాదారులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, అర్చకులు క్రిష్ణప్రసాద్ భట్టర్, క్రిష్ణరాజుభట్టర్, సిబ్బంది నాగరాజ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్యను పరిష్కరించిన టిడిపి యువ నేత

**గోపవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

అసలే వేసవికాలం, ఆపై నీరు దొరకని కష్టకాలం, సకాలంలో నీరు అందక పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండేవారు ఇది గోపవరం మండలంలోని పెద్ద గోపవరం గ్రామ పరిస్థితి.... అయితే నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో తమ సమస్య సద్దుమణిగిందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని పెద్ద గోపవరం గ్రామంలో సుమారు 200 కుటుంబాలు కలవు . నిత్యం నీటి కష్టాలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండేవారు. ఇళ్లకు కులాయిల ద్వారా నీరు వస్తున్నప్పటికీ చాలా తక్కువ శాతం లో వస్తుండడంతో మోటార్లు వేసుకొని నీటిని పట్టుకావాల్సిన దుస్థితి ఏర్పడేది. అయినప్పటికీ సక్రమంగా నీరు వచ్చేవి కావని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ నీటి కోసమై తాము పనులు కూడా మానుకుని ఇంటి వద్దనే ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు .ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోకపోవడంతో ప్రజలు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులతో పాటు గ్రామస్తులు నీరు అందక ఇక్కట్లు పడేవారు. రానున్న ఏప్రిల్ ,మే మాసాలలో తమ పరిస్థితి మరింత దుర్భరంగా మారనుందని తెలుసుకున్న గ్రామస్తులు సంబంధిత విషయాన్ని బద్వేలు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి కొత్త బోర్ వేయించి ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్ ఇప్పించి 18 గంటలలోపు నీటి సమస్యను తీర్చడం జరిగినదన్నారు. గతంలోనూ రెండు బోర్లు వేయించేరని, ప్రస్తుతం వేసిన మూడవ బోరు తో తమ సమస్య సద్దుమణిగినట్లు అయిందని ఈ మేరకు గ్రామస్తులు యువనేత రితేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**దువ్వూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ నాగరాజు అన్నారు. శనివారం పుల్లారెడ్డిపేటలోని ఎస్సీ హాస్టల్ నందు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఉప ప్రధానిగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన వ్యక్తికి భారత రత్న అవార్డు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరనారాయణ రెడ్డి, అజయ్‌బాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

